www.narendramodi.som

# Improving Democratic Climate…

by Narendra Modi 24. December 2009 16:35

మిత్రులారా,

ఇది ఒక వంతెన, బ్లాగ్ కాదు. ఆలోచనలద్వారా, భావాలద్వారా మనని కలిపే వంతెన. నన్ను కార్యోన్ముఖుడిని చేసే వంతెన. భూమి వేడెక్కడం (గ్లోబల్ వార్మింగ్) నకారాత్మకమైన ప్రభావాన్ని చూపితే, గుండె వెచ్చనవ్వడం సకారాత్మక ప్రభావాన్ని చూపుతుంది. గుండె వెచ్చనవ్వడానికి ప్రపంచశిఖరాగ్రసమావేశాలు అక్కరలేదు, ఈ వంతెన చాలు.

చలికాలం తనకైనా, ప్రజాస్వామ్యానికైనా చక్కని ఆరోగ్యం పొందడానికి తగినది. ప్రజాస్వామ్యపు ఆరోగ్యం ప్రజలందరి ఓటుమీద ఆధారపడి ఉంటుంది. ప్రజాస్వామ్యానికి కేంద్రమైన ఎన్నికలలో ప్రజలందరూ ఓటు వేస్తే, ప్రభుత్వానికి, ప్రజలకి మధ్యగల హక్కుల, బాధ్యతల బంధం బలపడుతుంది. ప్రజాస్వామ్యం మరింత ప్రాణవంతము, సంపూర్ణము అవుతుంది. మన లక్ష్యం నూరు శాతం ఓటు వినియోగం సాధించడం. అల్పమైన ఓటు వినియోగం అల్పమైన ప్రజాస్వామ్యాన్ని సూచిస్తుంది. అటువంటి పరిస్థితి ప్రజాస్వామిక వాతావరణాన్ని ఊగిసపరుస్తుంది.

అయితే, అటువంటి పరిస్థితిని తప్పించే బాధ్యత మనదే. కనుకనే గుజరాత్ ప్రభుత్వం స్థానిక స్వయంపాలన సంస్థల ఎన్నికల్లో ఓటువినియోగాన్ని తప్పనిసరి చేస్తూ శాసనసభలో బిల్లు ప్రవేశపెట్టింది. ఇది స్వతంత్ర భారతచరిత్రలో విప్లవాత్మకమైన అడుగు. ఈ బిల్లు ప్రకారం పౌరులందరూ గ్రామపంచాయితీ, తాలూకా, జిల్లా పంచాయితీ మరియు పురపాలకసంఘాల ఎన్నికలలో తప్పని సరిగా ఓటు చేయాలి. ఏ ఓటరైనా ఏ అభ్యర్థికీ ఓటు వేయకూడదనుకుంటే, నకారాత్మకమైన ఓటు వేయవచ్చును. ఓటు వేయని వారికి రాష్ట్ర ఎన్నికల సంఘం నోటీసు పంపుతుంది.

భారతదేశ ప్రజాస్వామిక ఆరోగ్యాన్ని మెరుగుపరచేందుకు గుజరాత్ చొరవ తీసుకుంది. ఇది మన ప్రజాస్వామ్యాన్ని ఓటరు కేంద్రితంగాను, పౌరకేంద్రితంగాను మారుస్తుంది. అంతేగాక, డ్రాయింగ్ రూం రాజకీయాల వ్యర్థచర్చలకి స్వస్తి పలుకుతుంది. తప్పనిసరి ఓటువినియోగం దేశయువతకి ఒక ముఖ్యప్రేరణ అవుతుందని నేను గాఢంగా విశ్వసిస్తున్నాను. ఓటువినియోగం ఎంత ఎక్కువైతే, ప్రభుత్వానికి జవాబుదారీతనం అంత ఎక్కువవుతుంది. మొత్తానికి ఇదంతా ప్రజోపయోగానికే దోహదపడుతుంది.

పైగా ఈ బిల్లు స్థానికసంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పిస్తుంది. ఈ అడుగు మహిళల సమానత్వానికి, మహిళా సాధికారతకి తోడ్పడుతుంది.

ప్రజాస్వామిక వాతావరణాన్ని మెరుగుపరచడానికి చేసిన ఈ ప్రయత్నంమీద మీ భావాలు, విమర్శలు చదవడం నాకు సంతోషాన్ని కలిగిస్తుంది. హక్కులు, బాధ్యతల్లాగే, ఆలోచనలు, క్రియలు ఒకే నాణానికి రెండు పార్శ్వాలు.

మనం ఇక్కడ ఆగుదాం, ఆలోచించడానికి, పనిచేయడానికి మాత్రమే సుమా.

భవదీయుడు



Copyright © 2009 NarendraModi.com